# పూర్ణ యామిని

'ఝాన్సీ'



గోదావరి వరదన యిసుకలో కూర్చుని నిండు పున్నమను చూస్తూవుంటే ఆ నదీతరంగాలలా యేవో జ్ఞాపకాలు మెదలసాగాయి. ఆ చందమామవంక అలా చూస్తుంటే నాకేవో మధురస్మృతులు జ్ఞాపకం రావడంపరిపాటి. అందుకే ముఖ్యంగా పున్నమ చంద్రుడంటే నాకెంతో యిష్టం. అసలు నాకే కాదు, అందరికీ ఆ వెన్నెలరేడంటే యిష్టం అనుకుంటా. అందువల్లే, ఆదికవులనుండీ ఆధునిక భావకవుల వరకూ అందరికీ ఆరాధ్య కవితా వస్తువయ్యాడు.

ఇప్పుడు అక్కయ్య రాజమండ్రిలో వుండడంవల్ల, తన పుణ్యమా అంటూ ఇన్నాళ్ళకు మళ్ళీ ఆ పావన గోదావరీతీరాన్ని కూర్చుని సెలకేరిని చూస్తూ గతస్మృతులను జ్ఞాపకం చేసికొనే అదృష్టం కలిగింది—

పదేళ్ళ క్రిందటి మాట— నేను క్రొత్తగా కాలేజ్ లో చేరిన రోజులు. అవే నా జీవితంలో ఎంతో మధురమైనవి, ఎప్పుడూ జ్ఞాపకం వస్తూ నన్ను ఆనందాబ్ధిలో ముంచేవి. కాలేజ్ లో చేరినా, అప్పటికింకా ముగ్ధ మెరుగని పసిహృదయంలా వుండేది. ఎవరైనా మనస్సుకు నచ్చితే యిక వాళ్ళకి ప్రాణం యివ్వాలనిపించేది. అప్పట్లో ఆ స్నేహం తప్ప, ప్రపంచంలోని యింకేవిషయమూ నన్ను అంతగా ఆకర్షించేది గాదు. నేను ఎప్పుడూ చిందులు వేస్తూ చలాకీగా తిరిగేదాన్నని మా క్లాసులో అంతా నేనంటే చాలా యిష్టపడేవారు. నేనుకూడా అందరితోనూ స్నేహంగావుండే దాన్ని. కాని అందరిలోనూ నా మనస్సును ఎక్కువగా ఆకర్షించినది పూర్ణ. పూర్ణ చాలా మంచి అమ్మాయి. సాధారణంగా తన చదువువిషయం తప్ప మిగిలినవేవీ అంతగా పట్టించుకొనేది కాదు. అయినా క్లాసులో అందరితోనూ స్నేహంగానే వుండేది. క్లాసులో ఎప్పుడూ తనదే ఫస్టుమార్కయినా, యీషణ్మాత్రం గర్వం లేకుండా అందరితోనూ సమానంగా ప్రవర్తించేది. అందుకే క్లాసులో అందరికీ తనంటే యిష్టం. నాకు మాత్రం పూర్ణ అంటే యిష్టమే కాక భావమూ, భావానికి అందని ఆపేక్షగా వుండేది. తను నాకు పూర్వజన్మలో ఎంతో సన్నిహితురాలై వుండాలి. లేకపోతే నాకు ఎందుకు తనమీద అంత మమకారం అనిపించేది నాకప్పుడు. పూర్ణతోడిదే లోకమన్నట్టు వుండే దానిని నేను. నా అదృష్టం, పూర్ణ కూడా నేనంటే యిష్టంగా వుండేటందువల్ల మా స్నేహలత చిగిర్చి పుష్పించడానికి ఏమీ అడ్డు లేకపోయింది. రాను రాను తనని తప్ప మిగిలినవాళ్ళెవరినీ అంతగా లక్ష్యపెట్టే దానిని కాదు నేను.

మా క్లాసులో యామిని అని ఒకఅమ్మాయి వుండేది. కాని అసలు తను క్లాసులో వున్నట్లే ఎవ్వరికీ తెలిసేది కాదు. అంత నెమ్మదిగా వుండేది. అందువల్ల నేనసలు

...ననుసరించి పట్టించుకోకుండా, తనంటే చాలా నిర్లక్ష్యంగా వుండేదానిని. కాని యామినిమాత్రం నన్నెప్పుడూ ఏదో విధంగా పల్కరించడానికి ప్రయత్నించేది. నాకు యిష్టమైతే తనకు సమాధానం చెప్పేదాన్ని లేకపోతే మాట్లాడకుండా వెళ్ళిపోయేదాన్ని. నేను తనకు నవ్వుతూ జవాబివ్వకపోతే, పాపం తన మొహం ముడుచుకుపోయేది. యామిని సహజంగా అందంగా వుండేది వికసించిన కుసుమంలా. కాని నేను పెడసరంగా జవాబు చెప్పినప్పుడు మాత్రం ఎవరికైనా సరే జాలికల్గేటంతగా మారిపోయేది తన మొహం. అయినా నేను మాత్రం ఏమీ పట్టించుకోకుండా వెళ్ళిపోయేదాన్ని. హాస్టల్లో ఎప్పుడూ నన్ను బ్రతిమాలి నా రూమ్‌లోనో, నా రూమ్ ఎదురుగా వరండాలోనో కూర్చునేది యామిని చదువుకోవడానికని. నేనెప్పుడైనా చదువుకుంటూ మధ్యలో తన మొహం చూస్తే తను నా మొహమే చూస్తూ కన్పించేది. అసలు చదువుతున్నట్టే వుండేదికాదు. కాని తను అట్లా నా మొహం చూస్తూ కూర్చున్నంతసేపు ఎంతో ఆనందంగా కన్పించేది. కాని తను అట్లా ఎందుకుంటుందో నేనెప్పుడూ ఆలోచించడానికి ప్రయత్నించలేదు. నాకెప్పుడూ పూర్ణ గురించి ఆలోచనలతోటే సరిపోయేది. అందువల్ల యామిని నాతో ఎంత సన్నిహితంగా వుండామని ప్రయత్నించినా, నా దుర్భావం తనని నాకు దగ్గర చెయ్యలేకపోయింది. ఆ విచారం తన మొహంలో స్పష్టంగా కన్పించేది కాని నేను లెక్కచేసేదాన్ని కాదు.

ఒకసారి నేను పూర్ణ ఫోటో తీసుకుని, నాది తనకిచ్చాను. ఎప్పటినుండో యామిని నా ఫోటో అడగాలనుకునేది గాబోలు, కాని నాదగ్గరనుండి ఎటువంటి సమాధానం వస్తుందోనని భయపడి అడగలేదనుకుంటా. నేను పూర్ణకి యిచ్చానుకదా, తనకి కూడా యివ్వకపోతానా అని చివరకు ధైర్యం చేసి నన్ను అడిగింది. అప్పటికి నా దగ్గర ఒకటే ఫోటో వుంది. బాగా నవ్వుతూ వున్నానందులో. నా కసలు తనకి ఫోటో యివ్వడం యిష్టం లేనందువల్ల అది బావుండలేదని వంక పెట్టి తరువాత వేరేదైనా యిస్తాలే అని చెప్పాను. కానీ అందులో నువ్వు నేచురల్‌గా వున్నావు. నా కదే కావాలని పట్టుపట్టింది యామిని. తన మొండిపట్టు చూసి నాకు చాలా కోపం వచ్చింది. కాని పాపం యామినికి ఎంత యిదిగా వుండేదో తన దగ్గర నా ఫోటో వుంచుకోవాలని, అంతవరకూ చేతిలో వుంచుకుని చూస్తూవున్న నాఫోటో తీసుకుని, చిన్న పిల్లలా క్రిందకు పారిపోయింది. నేను కోపంతో తన వెనకాలే పరుగెట్టాను. మేడ అంతా తిప్పింది కాని, తను నా చేతికి దొరకలేదు. నేను వుడుకుమోతనంతో నా రూమ్‌కు వచ్చి తలుపు వేసుకుని కూర్చున్నాను. తరువాత వచ్చి ఎంతో బ్రతిమాలింది యామిని తలుపు తియ్యమని. కాని తను ఫోటో తిరిగి యివ్వడానికి మాత్రం ఒప్పుకోలేదు. ఆ రోజంతా నన్ను మామూలుగా నవ్వించడానికి ఎన్నో ఎత్తులు వేసింది.

నేను సాధారణంగా అందరితోనూ ఎంతో చనువుగా వుంటూ, యామిని విషయంలో మాత్రం తను నాస్నేహాన్ని ఎంతగానో కాంక్షిస్తున్నా కూడా, నేను తనంటే ఎందుకంత నిర్లక్ష్యంగా వుండేదాననో అర్థంకాదు. నేను కోపంవచ్చి తనతో మాట్లాడకపోయినప్పుడల్లా, పాపం తనెంతో జాలిగా చూస్తూ, నేనెంత కసరికొట్టినా సరే అస్తమానూ నా వెనుకే తిరుగుతూ వుండేది. తనకి నేనంటే ఎందుకంత యిష్టం? తనని అంతగా ఆకర్షించడానికి నాలో ఏం వుంది? అని ఎంత ఆలోచించినా జవాబు దొరకలేదు. కాని నాకు పూర్ణ అంటే ఎందుకిష్టమో? నన్ను తను ఎందుకంతగా ఆకర్షించిందో ఆలోచిస్తే నా ప్రశ్నకి జవాబు దొరికి వుండేది. కాని అప్పుడు యామినిని అర్థంచేసికొనడానికి ప్రయత్నించేదానిని కాదసలు. అందువల్ల తను ఎంతో వుత్సాహంగా నాతో కబురు చెప్పబోతే నేను విసుగ్గా మొహంపెట్టి వెళ్ళిపోయేదానిని. పాపం, నా నిర్లక్ష్యానికి యామినిమనస్సు ఎంత బాధపడేదో. అప్పటికీ తను నన్ను విడచివుండేది కాదు.

ఒకసారి పూర్ణ వరుసగా పదిరోజులు కాలేజ్‌కు రాలేదు. క్లాసులో ఏమీ తోచేదికాదు తను లేనందువల్ల. తరువాత కబురుచేసింది పూర్ణ తనకు 'ఫ్లూ' వచ్చిందని. తనకు త్వరగా తగ్గిపోవాలని ప్రార్థించుకుంటూ, ఆ పది రోజులూ దినమొక యుగంగా గడిపాను. నేను డల్‌గా వున్నందువల్ల యామిని కూడా అదోమాదిరి వుండేది నన్ను ఎంతో సానుభూతితో చూస్తూ. పూర్ణ మళ్ళీ కాలేజీకి రావడం మొదలుపెట్టాక, రోజులు ఎప్పటిలాగే - పూర్ణ యెడల అనురాగమూ, యామిని యెడల నిర్లక్ష్యమూ పెరుగుతూ, గడచిపోయాయి.

ఒకరోజు పూర్ణను కాలేజ్ గేటువరకూ సాగనంపి వచ్చేస్తున్నాను. రోజూ సాయంత్రం తనను అట్లా సాగనంపడం నా వెనకనే యామిని కూడా అనుసరించి రావడం, నేను తనని పల్కరించకుండా తిన్నగా "మెస్"కి వెళ్ళడం అలవాటు. ఎప్పటిలాగే సంతోషంతో గంతులువేస్తూ, చూసుకోకుండా క్రింద గొప్పు తగిలి పడిపోయాను. అప్పుడు మా కాలేజ్ స్విమ్మింగ్ పూల్ చుట్టూ ఫెన్సింగ్ వేస్తున్నారు. నేను వెళ్ళి యినుపతీగలు గుచ్చివున్న ఆ సిమెంట్ స్తంభాలమీద పడ్డాను. వెంటనే నా వెనకనే వస్తున్న యామిని భయంతో అరిచి నా వేపుకు పరుగెత్తడం మాత్రం నాకు తెల్సు. తరువాత ఏం జరిగిందో నాకు తెలియలేదు. నాకు మెల్లగా మెలకువ వచ్చేసరికి ఏవో మాటలు వినబడుతున్నాయి, కాని కళ్ళు తెరచి చూడలేకపోయాను. ఆ వాతావరణాన్ని బట్టి, నేను హాస్పటల్‌లో బెడ్ మీద వున్నానని వూహించుకున్నాను. ఇంతలో నాకు చిరపరిచితమైన మా వార్డెను గొంతు, డాక్టరుతో మాట్లాడుతూ వినిపించడంచేత కదలకుండా పడుకుని వినసాగాను. వాళ్ళమాటలు పూర్తయ్యేసరికి నా మత్తు పూర్తిగా వదిలిపోయింది. వాళ్ళ కబుర్ల సారాంశం యిది: నేను క్రింద పడడంలో యినుపవూచ నా నుదుటిమీద గుచ్చుకొని, చాలా రక్తం కారిపోయినందువల్ల నేను స్పృహ తప్పి పడిపోయానట. నా వెనకనే వున్న యామిని వెంటనే వెళ్ళి మా వార్డెనుతో చెప్పి, టాక్సీ పిలిపించి, దగ్గరలోనున్న ఆ హాస్పిటల్‌కు తీసుకు వచ్చిందట. డాక్టరుగారు పరీక్షచేసి, చాలా రక్తం పోయినందువల్ల రక్తం ఎక్కించాలని చెప్పారు. కాని బ్లడ్ కోసం బ్లడ్ బాంకుకు పంపాలన్నారట ఆ హాస్పటల్‌లో అప్పుడు రక్తం లేనందువల్ల. కాని యామిని నాకింకా స్పృహ రాకపోవడంచూసి, బ్లడ్ తెచ్చేసరికి ఆలస్యం అవుతుందేమోనన్న భయంతో తన రక్తం నాకు సరిపోతుందేమో పరీక్షచేసి తీసుకోమందిట. డాక్టరుగారు యామిని కంగారుచూసి నేను తనకేమవుతానని అడిగారట. అప్పుడు యామిని ఏడుపుమొహంపెట్టి "డాక్టరుగారూ! ముందు నా ప్రాణం అయినాసరే తీసుకుని యీ అమ్మాయిని కాపాడండి. మా బాంధవ్యం మీకు చెబితే అర్థం అయ్యేదికాదు. ముందుగా నా రక్తం తీసుకోండి" అని ఆవిడని బ్రతిమాలిందట.

(38-వ పేజీ చూడండి)

డాక్టరు— ఏమిటోయ్ ఇది ఆశ్చర్యంగా ఉందే! నీ బరువు నిన్న 120 పౌన్లు. ఈవేళ 110 పౌన్లు ఉందే, మరి?

రోగి—నిన్న అన్నం తిని వచ్చానండి.

—రాయప్రోలు బ్రహ్మానందశాస్త్రి (బందరు).



## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యనుగురించిన్నీ మీరు తెలుసుకోనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీ వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామా యున్ను వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతి చేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మా అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.



# పూర్ణయామిని

(93 వ పేజీ చూడండి)

ఆవిడ యామిని ప్రవర్తనకు ఆశ్చర్యపడుతూ, తనరక్తం తీసుకుని నాకు ఎక్కించారట. రక్తం తీయడంవల్ల బలహీనం అయిపోయి రాత్రంతా యామిని నన్నుగురించే కలవరిస్తూ సరిగ్గానిద్రపోలేదట. తనకి ప్రొద్దున్నే కాస్త నిద్రపట్టిందిట. ఆతర్వాత మాయిద్దరినీ జాగ్రత్తగా చూడమనిచెప్పి మా వార్డును వెళ్ళిపోయారు. డాక్టరుగారు కూడా ఏదో సీరియస్ కేస్ చూడాలని అక్కడనుండి వెళ్ళిపోయారు.

నేను నెమ్మదిగా కళ్ళుతెరచి నాప్రక్కనే వున్న బెడ్ చూసాను. యామిని ఎంతో ప్రశాంతంగా నిద్రపోతూ కన్పించింది. నిద్రలోకూడా నవ్వుతోంది ఏదో కమ్మని కలగన్నట్లు - వెంటనే లేచి వెళ్ళి తనని కౌగిలించుకోవాలనిపించింది. అన్నాళ్లుగా నాలో పేరుకొనిపోయినవిరక్తిత్వం, అయిష్టత, కోపం మంచులా కరిగిపోయింది. యామిని నాకోసం అంత త్యాగం చెయ్యడానికి కారణంకొంతమందికి తనుచేసినది త్యాగంలా కనుపించకపోవచ్చు. కాని నేను తనని ఎంతగా కసరికొట్టినాసరే, ఆపదలో నాకు తనుచేసినసహాయాన్ని ఏమనాలి? నేను అప్పటికైనా కళ్లు తెరచినందువల్ల తన సహాయాన్నే కాకుండా, తన మనస్సుని అర్థం చేసికోగలాను. ఇన్నాళ్ళూ తన స్నేహామాధురిని కాళ్ళతన్ని నందుకు నన్ను నేనే నిందించుకున్నాను. తను మేల్కొన్నతరువాత ఎట్లా పల్కరించడమా అని ఎంతో సిగ్గుపడ్డాను. అంతలో యామిని మేల్కొంది. నేను మెలకువగానూ, కొస్త కులాసాగానూ వుండటం చూసి తన మొహం పుచ్చపువ్వులా వికసించింది. నా మొహంలో మార్పునుకూడా గుర్తించగలిగిం దనుకుంటా నెమ్మదిగా లేచి వచ్చి నాప్రక్కన కూర్చుంది. తనని ఎట్లా క్షమార్పణ అడగాలో అంతవరకూ ప్లాను వేసుకున్న నేను అప్పుడు అసలు నోరు విప్ప లేకపోయాను. కాని మాకళ్ళూ, మనస్సులూ మూగగా ఏమో మాట్లాడుకున్నాయి. నర్సు వచ్చి పిలిచేంతవరకు మే మిద్దరం అసలు యీలోకంలో లేము. నర్సు నా తలకు బాండేజ్ సరిగ్గా కట్టేసి వెళ్ళిపోయింది.

అంతలో యామిని తన పర్సులోనుండి డైరీతీసి ఏదో వ్రాసి మళ్ళీ వచ్చి నాదగ్గర కూర్చుంది. అంతవరకూ మేమిద్దరం అసలు మాట్లాడుకోలేదు. నా కెందుకో తనడైరీ చదవాలనిపించింది. నాకుకూడా డైరీ వ్రాసే అలవాటుంది. ముఖ్యంగా పూర్ణవిషయంలో నాభావాలూ, అనుభవాలూ వ్రాసుకునే


బై-కొలేట్స్

లాగగానే వచ్చే స్ట్రిప్ ప్యాకింగులో ఇప్పుడు దొరకుచున్నది.

మార్టిన్ అండ్ హారిస్ ప్రైవేట్ లిమిటెడ్

దాన్ని డైరీలో. అందువల్ల యామిని డైరీలో నా గురించి వ్రాసుకొనివుండాలని వూహించి తనని అడిగాను డైరీ యిమ్మని. యామిని ఒక్క నిమిషం ఆలోచించి లేచివెళ్ళి డైరీ తెచ్చి నాకిచ్చింది. ఒక్కొక్క పేజీ చదువుతూ వుంటే యామినిమీద జాలి, నామీద నాకే కోపం పెరగసాగాయి. నేను నా డైరీలో ఏమి వ్రాసుకున్నానో అవే భావాలు. నేను పూర్ణ కనుపించకపోతే ఎంతబాధపడేదాన్నో నేను కన్పించకపోతే యామిని అంతబాధపడేదట. నాకిష్టంఅయినఅమ్మాయికి నేనంటే ఇష్టం లేదని తెలిస్తే నాకు ఎంతకష్టంగా వుంటుందో తెల్సు. ఆసంగతిమాత్రం నేను కలలోగూడ వూహించలేను. అదేవిధంగా నాకు తనంటే యిష్టంలేదని తెల్సి యామిని ఎంత బాధపడి వుంటుందో అప్పుడే తెల్సుకోగలిగాను. నన్ను పూర్ణ నిర్లక్ష్యంచేసినా ప్రేమనుగుర్తించకుండావుంటే నాకెంతబాధ కల్గేదో ఒక్కసారి ఆలోచిస్తే, యామినిబాధ నాకు అర్థం అయివుండేది మొదటనే. మనలను మనస్ఫూర్తిగా ప్రేమించే వ్యక్తులు దొరకడం చాలా అరుదు. అందులోనూ మనం అంటే ఎవరికైనా ఎంతో యిష్టమని తెలిస్తే మనం ఎంత సంతోషపడతాం? నేను పూర్ణని ఎట్లా ప్రేమించానో అట్లాగేయామిని నన్ను ప్రేమిస్తుందంటే; ఆవిలువ, ప్రేమ నాకొక్కదానికే అర్థంఅవుతాయి. నన్ను సంతోషపెట్టాలనీ, అదే తనకు ఆనందమనీ భావించే యామినిని నేను తిరిగి సంతోషంపెట్టడంకంటె చెయ్యవలసిందేముంటుంది? అంతవరకూ తనని నిర్లక్ష్యం చేసినందుకు నన్ను నేనే నిందించుకుని మిగిలిన కాలం తనతో ఎట్లా గడిపానో చెప్పనవసరం లేదనుకుంటా.


నేను ఒక ఫోటో ఫ్రేమ్‌లో మధ్య నా ఫోటో పెట్టి, అటూ ఇటూ యామినీ పూర్ణల ఫోటోలు పెట్టుకున్నాను. అది చూసి ఒకసారి రుక్కు, వాళ్ళిద్దరిలో ఎవరంటే నాకెక్కువ యిష్టం? అని అడిగింది. ఎవరినైనా మల్లె గులాబీలలో నీకు ఏది ఇష్టమంటే ఏం చెబుతారు? మల్లి పరిమళానికీ, గులాబీ మృదుత్వానికీ సాటిలేనివి. యామినీ పూర్ణలలో ఒకరు మనస్సున మల్లెలు విరియిస్తారు. ఇంకొకరు గులాబీలను గుబాళింప చేస్తారు. అందువల్ల రుక్కు ప్రశ్న జవాబులేని ప్రశ్నే అయ్యింది. నేనెప్పుడూ మా ముగ్గుర్నీ విడదీసి ఎవరెక్కువ అని ఆలోచించలేను.

ఆ సంవత్సరం నేను, యామినీ, పూర్ణ ఎట్లా గడిపామో చెప్పాలంటే, మాస్నేహాన్ని చూసి చాలామంది ఈర్ష్యపడేవారంటే అతిశయోక్తి కాదు. ఆ తర్వాత ముగ్గురం విడిపోవాల్సి వచ్చింది. కాని మనుష్యులు దూరమైనంతమాత్రాన మనసులు దూరమౌతాయా? ఎవరికి వీలు కలిగినప్పుడు వాళ్ళం ఉత్తరాలు వ్రాసుకుంటూనే ఉన్నాము. కానీ అంతా తలోమూలా ఉండడంవల్ల మేం ముగ్గురం కల్సుకోవడానికి ఇంతవరకూ వీలుకాలేదు. కాలగర్భంలో ఎన్ని కలిసిపోయినా, మా ఆనాటి స్నేహమాత్రం చెక్కుచెదరకుండా వుండడం నాకు నిజంగా గర్వించదగ్గ విషయమే. ఆ గడచిపోయిన రోజులు తిరిగి రాకపోయినా, బాల్య మధుర స్మృతులను దృష్టికితెచ్చే ఆ జ్ఞాపకాలు మాత్రం ఎన్నటికీ మాయవు. యామినీ పూర్ణలను జ్ఞాపకంచేసేపూర్ణ చంద్రుడంటే అందుకే నాకంత ఇష్టం. మేం ముగ్గురం కల్సుకొనే మధురక్షణం ఎప్పుడొస్తుందోనని ఒక నిట్టూర్పు విడిచాను.

అంతలో "ఊహాలోకంనుండి ఇప్పటికి ఊడిపడ్డావా?" అంటున్న అక్కయ్య మాటలు నన్ను పూర్తిగా ఈ లోకానికి తీసుకొచ్చాయి. ప్రక్కనే మెల్లగా పారుతున్న గోదావరి, ఆ ఇసుక తిన్నెలూ, ఆ చందమామా, అంతా అట్లాగే ఉన్నారు. "నిన్ను నవరసాలూ ప్రదర్శింపజేసిన ఆ ఊహా గానమేదో మాక్కూడా విన్పించకూడదూ?" అన్నాడు అన్నయ్య. కాని, కథల్లోతప్ప, మాలాంటి మనుష్యులున్నారంటే నమ్మలేని వారికి నా భావాలేం అర్థం అవుతాయి? అటువంటివాళ్ళకి నా చిరునవ్వే సమాధానం. ★


## శబ్దగ్రహణాలలో విశేష పురోగతి





Model-210 KWK-W
Price Rs. 540/-Plus taxes

మెట్జ్ రేడియో
ప్రింటెడ్ సర్క్యూట్‌తో

- గిల్టు అలంకరణములతో అందమైన వెనీర్డ్ పెట్టె
- ఆరు కొత్త ట్యూబులతో హైసెన్సిటివిటీ సెలక్టివిటీ
- అయిదు స్ప్రెడ్ బ్యాండ్స్
- ఫ్యాన్ షైప్ ట్యూనింగ్ ఇండికేటర్ వ్యాపార భోగట్టాలు కోరబడుచున్నవి.

హై-ఫై. రిప్రొడక్షనుకు శీర్షస్థితికనుగుణముగా రూపొందింపబడినది.

పశ్చిమ జర్మనీ సహకారముతో ఇండియాలో తయారుచేయబడినది.

Sole Distributors - METRO MUSICS
543 — Kalbadevi Road, Bombay - 2_GRAM_METMUSICS.

తూర్పు, పశ్చిమగోదావరి, విశాఖ, శ్రీకాకుళం జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు:
హిందుస్తాన్ ఏజన్సీస్, 24/225 ఏ, దానవాయిపేట, రాజమండ్రి.
కృష్ణాజిల్లాకు డిస్ట్రిబ్యూటర్లు:
ఆంధ్ర ఎలక్ట్రిక్ హౌస్, పార్కురోడ్, విజయవాడ-1.